కీర్తనలు

# సాయి గానసుధ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని గీతా దీక్ష వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) గీతా దీక్ష వారి వెబ్ సైట్: http://geetadeeksha.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో గీతా దీక్ష వారి వెబ్ సైట్ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## గీతా దీక్ష వారి వెబ్ సైట్:

## http://www.geetadeeksha.com



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు శుభమస్తు



# శ్రీ సాయి గాన సుధ


రచన :

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు

M.Tech



## సతీ సమేత అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు


Address :

Flat No.5; Plot 61,

Siddardha Apartments,

Siddardha Nagar,

Hyderabad - 500 038, A.P, India

E-Mail : deekshitulu_a@yhaoo.com

Mobile : 9393021360

Website: http://www.geetadeeksha.com/

# ముందుమాట

కొన్ని సంవత్సరాల క్రింద "శ్రీసాయి సంకీర్తనా సుధ పేరుతో ఒక చిన్న ప్రయత్నం చేసి అన్నమయ్య సంకీర్తనలలో నాకిష్టమైనవి ఎన్నుకుని వాటిని సాయిపరంగా మార్చి నాకు తెలిసిన వారికిచ్చి తృప్తి పొందాను. మిత్రుల సహకారం గురువుల దయవలన అది నెరవేరింది. రోజుకొకటిగా నెలంతా పాడుకోవాలని నా ఊహ.

ఇప్పుడు సాయిగానసుధ పేరుతో వాటికి మరికొన్ని నాకిష్టమైన త్యాగయ్య, రామదాసువంటి ఇతర కీర్తనలు, పాటలు కలిపి మీముందుంచుతున్నాను. మన నానమ్మలు మనకి పాడి నిద్రపుచ్చిన పాటలు మళ్ళీ మనం మన మనుమలకీయలేం అని నాబాధ. ఈరోజుల్లో సాయిభక్త సంఘాలు పెరిగాయి ఈపాటలు

ముఖ్యంగా జోల పాటలు సాయికోసం వ్రాశాను కాబట్టి చాలామందికి ఆనందం కలిగిస్తాయి. పాడి మీపాపాయిలని ఆనందపరచండి.

1960లో మా అమ్మగారికి తెలిసిన ఒకరు, తనకిష్టమైన సినిమా పాటలను వెంకటేశ్వర స్వామి పేరుమీద మార్చుకుని పాడుకుంటుండేది. 'చల్లని రాజా ఓ చందమామా' అనే పాటను 'చల్లనిదేవా ఓ వెంకటేశా!'.... అంటూ మార్చి పాడేది. ఆవిడకి సంగీత జ్ఞానంలేదు. కానీ రాగయుక్తంగా పాడేది. శ్రావ్యమైన గొంతు, పాటే పూజ అనే భావనతో పాడేది.

'సంగీత జ్ఞానము భక్తి వినా సన్మార్గము కలదే' అన్నాడు త్యాగరాజు. ఆవిడలాంటి వారికోసమే ఈ నాప్రయత్నం. ఒక్కసారి ఆలోచించండి. నాలుగు చేతులూ, ఐదు ముఖాలు, మూడు కళ్ళు – ఇదంతా ఊహగాక ఇంకేమిటి. వేయి తలల ఆదిశేషుడు పైన ఆ శ్రీమహావిష్ణువు శ్రీలక్ష్మితో ఉండడం సాధ్యమా? ఊహల్లో సాధ్యమే. అందుకే నా ఆలోచన

ఏమిటంటే, చూచింది నిజం. చూడంది నమ్మకం. (నమ్మక పోవచ్చు కూడ) గాలి కనబడదు. అనుభవమిస్తుంది. ఆ భగవంతుడు కూడా అంతే. అనుభవమయ్యేదాకా నమ్మకం. అనుభవమయ్యాక నిజం. చల్లటిగాలి ఆనందమిస్తుంది నేనున్నానని తెలుపుతుంది. కాని మనం ఆ గాలికి చేరువైతేనే కదా?

అట్లాగే ఆయన చల్లటిగాలిలా ఎక్కడైనా ఉన్నాడు. అనుభవించటానికి ప్రయత్నం మాత్రం మనిషి చేయాల్సిందే.

ఆ స్వామిని కీర్తించండి.బాబాయే ఆ స్వామి అని నమ్మినవారికి ఆ బాబా వాళ్ళ ఊహకి తగిన విధంగా కనిపించాడు, కనిపిస్తాడు. ఇది వాదన అవసరంలేని సత్యం. నాకు వచ్చిన భగవదుపాసన గానం నా చిన్నతనంనుంచి పాటమీద ఉన్న మక్కువతో నేను నేర్చుకున్న కీర్తనలను జోలపాటలను, త్యాగయ్య, రామదాసు కీర్తనలను సాయిగాన సుధగా సమర్పిస్తున్నాను.

వీటిమీద నాకు ఏహక్కులేదు. హక్కులన్నీ బాబావే. సర్జన్ చేతిలో కత్తిగొప్ప ఏముంది? గొప్ప సర్జన్‌దే కదా.

## అంకితం

కం॥ పొంకంబుగ నేమార్చితి
సంకీర్తనలన్నులార! క్షమియించరెనన్
అంకితమిచ్చెద సాయికి
పంకంబును కడుగుకొందు పాపము పోవన్

ఆధారం : కృష్ణా నీబేగనే బారో......

# ప్రార్థన

కృష్ణా నువ్ వేగమే రావో
వేగమే రావో వెన్నుదిని పోవో ॥కృష్ణా॥

పాలిచ్చు పూతనని పంపేవు యమపురికి
పాపిశిశుపాలునికి పరమ మిచ్చావు
పరులనిందలు నీకు బాగాయెనేమో! ॥కృష్ణా॥

కాళీయు పడగలను కాలితో త్రొక్కావు
కంసుని నిద్రను కలిపేవు గంగ
కౌగిలించిన సతుల కనుమరుగయ్యేవో ॥కృష్ణా॥

పార్థుని పాలిట బంధువు గురువై
పరమ బోధను గీత బరపి బ్రోచావు
భయము దీర్చేవాడ పరుగున రావో ॥కృష్ణా॥

**రాగం :భూపాలం**

మేలుకో షిర్డీ నివాస మేటి సుగుణ యోగీశా
మేలుకోవే మాపాలి మించిన నిధానమా ॥మేలుకో॥

కరుణ, మమ్ము ఏలి ఘనమైన మహిమ చేత
సరియైన దారిజూపు సద్గురువా
ద్వారకామయిలోన దర్శనమ్ములను యొసగి
మురియు వరాలిచ్చే మూల పురుషా ॥మేలుకో॥

తలచి నిన్ను మేము ధన్యులయితిమో దేవా
నిలచీ రక్షించేటి నిర్గుణుడ
చెలగీ షిరిదిలోన శ్యామ వంటి భక్తులనే
మెలకువ కాపాడేటి మేటి దాతా ॥మేలుకో॥

**రాగం :** అభోగి

మనుజుడై పుట్టి మనిషిగ జీవించి
నిను కొలిచేవారి నేలి నావే

నిష్టతొ శరణను నీ నిజ భక్తుల
కష్టమునుండి కాపాడీ
ఇష్టమౌ కోర్కెలె ఇంపుగాను తీర్చి
అష్టైశ్వర్యములు అంద చేయుము సాయి ॥మనుజు॥

తీరగ గర్వము చాందోర్కరుకీ
గరపితివయ్యా గుణపాఠం
చరణము నంటుచు సాయి పూజ సేయ
వారిని పాపపు వార్ధి బ్రోతువు సాయి
॥మనుజు॥

**రాగం :** షణ్ముఖ ప్రియ

పరమ పురుష షిరిడి వాస శరణు శరణురే
తీరుగా మము బ్రోవుమా ॥పరమ॥

గురువు నీవే శరణు నీవే కరుణ గనుమురే
అమిత దయ మము దేవ
చూచి వరాలను దయ సేయవా ॥పరమ॥

హితవు నీవె గతివి నీవె పితవు సఖుడురే
కృపతో కను గురునాథ
దాసగణాలకు వరదాయక ॥పరమ॥

రాగం : సావేరి

దీనుడను నేను దేవుడవు నీవు
దీనులు కొలిచే దివ్యయతీంద్ర ॥దీను॥

మదమును ఎరుగను మచ్చర మెరుగను
ముదమున నామది మెదిలేవా
వదలబోను నీ పాదములను స్వామి
వదలకు ఇక నను వినతిది దేవ ॥దీను॥

కొలుతునే భక్తిని కొలుతునే శరణని
పిలచిన నామొర వినలేవా
అల షిర్డీలో తాత్యా మరణము
తొలగగ నీవే చేకొనలేదా ॥దీను॥

రాగం : సామంతం

తానే తానే అందరి గురుడు
జ్ఞానమిచ్చెడి యోగి సర్వత్యాగి ॥తానే॥

శమనమే లేని మత ఛాందస పోరు
గమనించి ధునినే వెలిగించి
క్రమముగ వారికి జ్ఞానము చేకూర్చి
కామన లొసగిన కర్మయోగి ॥తానే॥

నరులకు సబూరి నాణ్యత ఒనగూర
కరుణించి శ్రద్ధను కలిగించి
గురువుగ తండ్రిగ కూరిమి జ్ఞానమ్ము
పరగగ చేసెడి బ్రహ్మయోగి ॥తానే॥

రాగం : సామంతం

ఇన్నిటా అంతటా ఇతడొకడే
పెన్నిధి సాయియె ప్రేరణ ఆయె ॥ఇన్నిటా॥

పరమ దయాళువు పాపనాశకుడు
అరయ లోకమున అతడొకడే
షిరిడి నివాసుని సేవచే భక్తులౌ
వరుసగ వారల పాపము బాసె ॥ఇన్నిటా॥

ఇలను సద్గురువు సిద్ధిని పొందుచు
పిలిచి లక్ష్మి షిండే కొనగే
వెలికి తీసి తొమ్మిది రూపాయలు
కలిమితో ఆమెను ధన్యను చేసె ॥ఇన్నిటా॥

**రాగం : హిందోళం**

దేవ దేవం భజే దివ్య ప్రభావం
సాయినాధ ప్రభూ చరణాబ్జ మాశ్రయం ॥దేవ॥

నిజ భక్తి పూజితం నిఖిలలోకేశ్వరం
రాజాధి రాజం రవితేజ భాసం
సుజనాళి పూజితం సౌఖ్యప్రదాయకం
భజే సాయినాధం పాప నాశం దేవం ॥దేవ॥

దీన జన రక్షకం దేవ భక్తోద్ధరం
ఘనకీర్తి మంతం కారుణ్య రూపం
జ్ఞాన ప్రదాయకం జాడ్య నిర్మూలకం
ఆనంద కారకం అఖిలేశ్వరం దేవం ॥దేవ॥

రాగం : రీతిగౌళ

ఇదియే సాధనము ఇహ పరములకును
ఇది విని పూజించ ఇడుములు తీరును ॥ఇదియే॥

ఆతడె పురుషుడు యోగ సాధకుడు
దాతై దయ చూపెడి దైవము
ఆతని మననమె సర్వ రక్షకము
చాతురి నిటు సాకరమీ నామము
॥ఇదియే॥

జంతు జాలముల జాలిని చూచుట
జాతి విచక్షణ జాడను వీడుట
సంతోషముతో సాయియె చెప్పెను
గీతలోని ఆ కృష్ణ బోధము ॥ఇదియే॥

రాగం : కానడ

కలదిందేమాట కమ్మనిదౌట
తెలుసుకో నీ మదిలో సాయి బాట ॥కలదిందే॥

పురిగొల్పు సాయి పుణ్యపు త్రోవ
కరుణ చూపి తానె ఘనుడా మూర్తి
మరువక తానే మహిమలు చూపి
కరగించు పాపముల కాచు తానె సాయి ॥కలదిందే॥

మన సాయినాధుడు మసిజీదులోన
వినుడు వింతగాను వెలిగించెనట
ఘనముగ చమురే లేకయె దీపాలు
తన మాయ చూపెనట ధన్యులను చేసి ॥కలదిందే॥

రాగం : కళ్యాణి

సర్వోపాయముల జగతి నాకితడే
యుర్వీతలిని యుగదైవము ఇతడే ॥సర్వో॥

ఇతడు మన యోగంబు, వీని కొల్చిన చాలు
ఇహపరంబుల బ్రోచు ఈ సాయియే
అతని దయచేతనే అమరుసంపదలన్ని
అతని త్రోవనే పోవ జ్ఞాన మొసగు
సతత మీతని కోరి, తిరిగి పోరు నిరాశ
సాయి రాముడె మనకు శరణాగతి ॥సర్వో॥

మనవి చేసిన చాలు, మన సంకటాలన్ని
సరిచేసి యొనరించు సహాయము
తనరూపు కలలోన తలచినంతనె చాలు
దయతానె చూపించి దరిచేర్చును
ఉన్నతుడు మన సాయి ఉప్పునీరగు బావి
తీర్చె మంచిగచేసి దివ్యాత్ముడూ ॥సర్వో॥

రాగం : భూపాళం

ఏ కులజుడేమి ఎవ్వడైన నేమి
చేకొని బాగుగ సాయి చేరిన వాడు ॥ఏకుల॥

చరణము సాయి తాకి సత్యపాలుడౌవాడు
పరనింద చేయుట పాపమని తల్చు వాడు
అరయంగ ప్రాణుల అత్యంత ప్రేమ చూచి
పరుల ఆత్మలో తననే పరికించువాడు ॥ఏకుల॥

సరిగని బీదవారి సాయము చేయువాడు
పరులను ద్వేషించి బాధించకుండువాడు
పరుల కష్టమె తనదౌ భావన చూచువాడు
ధరణి సాయినాథు దాసుడయిన వాడు ॥ఏకుల॥

రాగం : భూపాళం

మేదిని జీవుల గావ మేలుకోవయ్యా
సాధన మాకెల్ల రక్ష సాయి మేలుకోవయ్యా

||మేదిని||

వరభక్తులును నిన్ను పరమయోగీ కాంచ
మెరయు హారతి తోటి మేలుకోవయ్య
నరక బాధలనే నగవుచు వదిలింప
నిరుపమ పరబ్రహ్మ నిద్ర మేలుకోవయ్యా

||మేదిని||

ధరణి నీ మననమ్ము తగ్గించు బంధాల
మెరయు సూర్య తేజుడ మేలుకోవయ్యా
గరపి జ్ఞానము మాకు కరుణతో కోర్కెలను
నెరపెడి యోగి రాజా నిద్ర మేలుకోవయ్యా ||మేదిని||

రాగం : మోహన

ఇతడొకడే సర్వేశ్వరుడు
శ్రిత కరుణాత్ముడు శ్రీ సాయినాధుడు ॥ఇతడొక॥

పరమ సాధులకు బంధువు డీతడు
అరయ దీనావళి కైశ్వర్యము
వర భక్తావళి పాలిటి భాగ్యము
సిరులొసగే ఈ శ్రీ సాయినాధుడు
॥ఇతడొక॥

మతము ఏదయిన 'మాలికు' ఒకడే
ఇతని బోధనము ఇంపయినదీ
గతము గీతలో కృష్ణుడు చెప్పిన
గతినే చెప్పెను ఈ సాయినాధుడు ॥ఇతడొక॥

రాగం : సారంగనాటు

సేవింపరో జనులారా చేరి మొక్కరో
జీవించె నరునిగ ఈతడు నారాయణుడు ॥సేవింపరో॥

జనుల కావ ఉన్నాడు సర్వేశ్వరుడు ఇట్లు
మునులలో మెరిసెడి ముత్యమయి
కనుల కప్పిన మాయ కరగించు దేవుడతడు
ఎనలేని యట్టి పెద్ద ఇలవేల్పు వలెను
॥సేవింపరో॥

హితము కోరి అన్నాడు యోగీశ్వరుడు ఇట్లు
మతములు సాధన మార్గమనీ
ఇతని బోధలు కాంచ ఎనయ మాలిక్ ఒకడె
జతలేని యట్టి గొప్ప జగదీశువలెను ॥సేవింపరో॥

రాగం : లలిత

నటనల భ్రమయకు నా మనసా
దిటవుగ ఈ సాయియె కలవాడు

కాంచిన సుఖములు కావు శాశ్వతము
ముంచెడి బాధకు మూలములే యివి
సంచితములగుచూ జరిగే కర్మలు
మంచిగ మార్చునే మన సాయి ॥నటనల॥

మారదు జగమిది మాయదారీ జగము
కోరిన కోర్కెలు పెంచేదే ఇది
క్రూరుల పనులు కూర్మిగా యుండును
వారల మాయలో పడరాదు ॥నటనల॥

రాగం : మాళవ గౌళ

నిత్య పూజలివివో నేరిచిన నోపో?
ప్రత్యక్ష దైవంబౌ సాయినాథునికీ ॥నిత్య॥

మనసే కోవెలట మమతౌ పుష్పమట
పెను హృదయమె సాయి పీఠమట
కన జీవ కరుణయె ఘననైవేద్యమట
తనభక్తుల కాచు సాయినాథునికీ ॥నిత్య॥

శరణే మంత్రమట శ్రద్ధయే ఘంటయట
అరయ సబూరే హారతట
జరిపెడి కీర్తనె చిరు దీపమ్మట
కరుణాత్ముడు ఈ కర్మయోగికినీ ॥నిత్య॥

రాగం : లలిత

అన్ని మంత్రములు ఇందే ఆవహించెనూ
ఎన్నగాను నాకు కలిగె ఇట్లు సాయి మంత్రము ॥అ॥

శైవులు జపియించె. ఆ శంభో శివ మంత్రము
కావ శాక్తేయులు నోచే కాళి మంత్రము
బ్రోవగా వైష్ణవులు పొందిరి విష్ణు దేవు మంత్రము
చేవనాకు కలిగె సాయినాథు మంత్రము ॥అన్ని॥

సన్నుతి జరిపిరి బౌద్ధులు శాక్యమౌని మంత్రము
పెన్నిధి కోరుచు అర్థులు లక్ష్మి మంత్రము
మన్నన జైనులు చేసేరే మహావీరు మంత్రము
సన్నిధి నాకు మిగిలె సాయినాథు మంత్రము ॥అన్ని॥

రాగం : పంతువరాళి

త్వమేవ శరణం త్వమేవ శరణం
కమలాప్తుని తేజ సాయినాధా ॥ త్వమేవ ॥

యోగిరాజ భక్తయూధ పరబ్రహ్మ
శ్రీ గణేశ హనుమద్రూపా
మాగతి దిద్దగ మహిలో వెలిశావయ్యా
రాగము నణగించు రవితేజ ॥ త్వమేవ ॥

ఇలను భాదితుల హితుడు గురుడవీవు
అలసట నెరుగని శ్రీ వరదా
సులభము శ్రేయము సుఖ కరము శరణమ్మె
కలిదోషహరణ శ్రీ గురునాధా ॥ త్వమేవ ॥

రాగం : మధ్యమావతి

నీ నామమే మాకు నిధియు నిధానము
ఆనాటి నీమాట నిధానాత్మకము || నీ నామమే ||

నమో పురుషోత్తమ నమో గురురాజ
నమో పరబ్రహ్మ నమోస్తు సర్వాత్మ
నమో యోగీశ్వర నమోస్తు సర్వేశ
నమో దీనాలవాల నమోస్తు శ్రీసాయి
||నీనామమే ||

నమో కరుణాత్మక నమో భక్త ప్రియ
నమో భవతారక నమోస్తు షిర్డీశ
నమో సర్వేశ్వర నమోస్తు సద్గుణా
నమో రాజాధిరాజ నమో సర్వజ్ఞ || నీనామమే ||

రాగం : జోగ్

కన్ను లెదుటిదే ఘన వైకుంఠము
సన్నుతి కొలిచిన సాయి భక్తునికి ॥ కన్ను ॥

తెలిసిన దెల్ల తత్వ రహస్యమే
కొలిచిన సాయిని గుణకరము
పలికిన దెల్ల పరమ వేదములె
చలియించని సాయి భక్తునికీ ॥కన్ను॥

పట్టినదెల్ల పరబ్రహ్మత్వమే
పుట్టుక నెరుగని పుణ్యునికి
పెట్టెడిదంతా మితిలేని సిరులె
చుట్టమై దీనుల చూచు వానికిని ॥కన్ను॥

రాగం : శుద్ధ ధన్యాసి

భావములోన బాహ్యమునందును
కావుము ఓసాయి అని కొలువవో మనసా ||భావము||

సాయి అవతారమ్మే దత్త గురుదేవునిది
సాయిలోనివే సర్వస్వంబులు
సాయినామమే జతలేని మంత్రము
సాయి సాయి ఓంసాయి సాయనవో మనసా ||భావము||

సాయి రూపమే మనసుకు సాయము
సాయి కరుణే జగతికి శ్రేయము
సాయి స్మరణమే సరియైన మార్గము
సాయి సాయి ఓంసాయి సాయనవో మనసా
||భావము||

రాగం : ముఖారి

ఆకటి వేళల అలుపైన వేళలను
తేకువ సాయి నామమే దిక్కు మరిలేదు
తేకువ సాయి నామమే ||ఆకటి||

అలసట వచ్చిన వేళ ఆపద చిక్కిన వేళ
మేలుకొని వేళల మేను సొక్కు వేళ
ఇలనీకు సాయి నామ మొక్కటే గతి గాక
కలనైన ఇతరము కాబోదు దిక్కు ||ఆకటి||

రోగము వచ్చిన వేళ రోతగ బ్రతుకవు వేళ
ఆగడమున అప్పుల వారాగ్రహించువేళ
భోగమూడి క్రుంగు వేళ బాబాయే గతిగాక
జగతిని ఇతరము మరిలేదు దిక్కు ||ఆకటి||

రాగం : లలిత

కలిగెనిదె నాకు కైవల్యము
తెలియనందరికి తీరనిదీ ॥కలిగె॥

జయ యోగీశ్వర జయశ్వేతాంబర
జయ మొసగు దయా సాగరమా
ప్రియమౌ భక్తుల వేదన తీరిచి
నయమొసగే నా గురుదేవ సాయీ ॥కలిగే॥

శరణము షిర్డీశ శరణము శ్రీసాయి
శరణు నొసగు మాగతి నీవై
వరము లొసంగుము భక్తి నొసంగుము
నిరతము కొల్చెద నీ పదములే ॥కలిగే॥

రాగం : పాడి

అదివో చూడరు అందరు మొక్కరు
మది గొని సాయిని మహిమాన్వితునీ ॥అదివో॥

రవి బింబమునే తలపించు తేజము
దివి చంద్రునిలో శీతలము
భువి భక్తులకే పుణ్యపు రూపము
వివిధాత్మలుగా వెడలు రూపము ॥అదివో॥

కొలచిన వారికి కూర్చును సాయము
బలిమిని త్రుంచును పాపము
తలచిన వారికి తానే దైవము
కలిమి కూర్చేటి గురువీ బ్రహ్మము ॥అదివో॥

రాగం : దేశాక్షి

మాపులే మరణములు రేపులే పుట్టువులు
చపలతనే మాని సాయి శరణను నరుడా! ॥మాపులే॥

చాలనవే ఇంక చాలు చాలదె జన్మమునకు
చాలకున్న లోకమిచ్చి చాలదు
వీలవని ఆశ వెఱ్రి వాని చేసి తీరు
చాలునింక సాయినిపుడు శరణను నరుడా ॥మాపులే॥

బాలుడైన పదినాళ్ళు బడయడు జ్ఞానమును
మేలుగాను యవ్వనాన మీఱుచుండు
కాలుడు పిలిచే వేళ కానని రోగాలాయె
చాలు మదిని సాయినీ శరణను నరుడా ॥మాపులే॥

రాగం : సామంతం

నీ వనగ ఒకచోట నిలచి యుండుట లేదు
నీవునికి జగమెల్ల నిండేను సాయీ ॥నీవనగ॥

తనవోలె ఇతర ప్రాణుల నెల్ల తిలకించి
దయను చూపించేటి అతడే నీవు
ఘనముగా నీకీర్తి సంకీర్తనలు పాడు
కడుపుణ్య భక్తుడే నిజముగా నీవు ॥నీవనగ॥

కులమతపు బేధమ్ము మదిని యెంచక నెవడు
గుణవంతుడై పరగు అతడే నీవు
చెలగి షిరిడీనున్న ఓ రాజయోగి నీ
బోధనలు పాటించు పుణ్యుడే నీవు ॥నీవనగ॥

హితము ఒరులకు కోరు హీన జన్ముండైన
ఇంపుగా ఓసాయి అతడైన నీవు
సతతమ్ము కరుణతో ధన మదమ్మే లేక
చక్కగా చరియించు సౌజన్యుడే నీవు ॥నీవనగ॥

రాగం :

ఆసలు నాలోనవే గుబ్బటిలగా
దోసిగ నేనే మిగిలా స్వామీ ॥ఆసలు॥

కందువ నేనిను కావగ పిల్చిన
అందలంపుపై నిలిపేవు
పొందుగ శ్రీసాయి ఈశుడ నే నిను
పొందితి ఇక నిను బోనీను స్వామి ॥ఆసలు॥

జ్ఞానముతో నిక చేరగ కోరితి
నే నిను యోగుల పరబ్రహ్మ
పూని నాదు ఈ పాపపు జన్మలు
దీనితో అంతము చేయుము స్వామి ॥ఆసలు॥

రాగం : ముఖారి

ఆలించు పాలించు ఆదిమపురుషా
జాలిదీరా సాయి శరణు కోరితిని ॥ఆలించు॥

గతినీవె పతినీవె ఘన సద్గురువు నీవె
నుతిని చేసేమే నువ్వేలు మమ్ము
ఇతరుల నెవ్వరి యాచించను నిను దక్క
సతతము నిన్ను నే శరణుజొచ్చితిని ॥ఆలించు॥

లోకదాతయు సాయె లోక బంధువు సాయె
మాకును శ్రీ సాయినాధుడదెవో వాడె
ఆకొన్న తన వారి అటుల గాచును గాన
చేకొని సాయినాధు శరణు జొచ్చితిని ॥ఆలించు॥

రాగం : పాడి

పుట్టు భోగులము మేము భువి సాయి దాసులము
నట్టనడిమి నరులు మాకీయ గలరా ||పుట్టు||

వాహనాలూ ఐశ్వర్యాలూ పొగిడేటి ఆశ్రితులూ
ఊహలకు అందనీ ఆయా విలాసాలు
ఆహా ఇచ్చే దెవరు మాకు అట్టి గురుదైవమేను
స్వాహా చేసే నరుల సాయమ్ము వలెనా ||పుట్టు||

పసగల పదవులూ బహురూప సుఖములూ
కోసుల భూములు గొప్ప భవనాలు
చూసి సాయే ఇచ్చునే మాకు చూడగ సమాధినుండి
ఒసగిన మాకివియన్ని ఒరులీయవలెనా ||పుట్టు||

రాగం : గుండక్రియ

దాచుకో నీ పాదాలకు తగ నే చేసిన పూజలివి
తోచే నీ కీరితి రూప పుష్పములు ఇవి సాయీ

॥దాచుకో॥

నేనీవిధినీ వ్రాయంగ నీపై సంకీర్తనలు
పూని నీవే ఇంత పొసగించితివి
ఓనాదేవ షిర్డీశ వినుతించ నెంతవాడ
కానిమ్మని నాకీ ధన్యత నిచ్చితి వింతే సాయీ ॥దాచు॥

ఈ మాట గర్వము కాదు నీ మహిమే కొనియాడితి గానీ
సేమంగ ఆ అన్నమయ్య చెప్పిన పాటనేను
నీమాన మార్చినాడను నేరము లెంచకు మీ
ఓ మాప్రభూ నే నీదాసుడ శ్రీసాయినాధుడ అయ్యా ॥దాచుకో॥

రాగం : సామంతం

ఇందరికీ అభయంబు నిచ్చుచేయి
ఇల్లిదె సిరులిచ్చి గాచుజేయి ॥ఇంద॥

వారూవీరనిగాక పావనుల జేయు చేయి
భారమునెంచకగాచె బాబచేయి
దారిజూపుటలోన సరిలేని యోగి చేయి
దరిజేరి చేయిబట్టి నిలుపు చేయి ॥ఇంద॥

ఆ మహల్సాపతికి అండయి నిలిచిన చేయి
ప్రేమే దైవంబనే వేత్త చేయి
ఏమరక దీనులకు హితవుజేసిన చేయి
కామనలను దీర్చేటి ఘనుని చేయి ॥ఇంద॥

రాగం :

ఇతరుల నడుగము ఇతడే మనదాత
ఇతడు సాయి మన ఈశ్వరుడితడే ॥ఇత॥

తత్త్వ బోధకుడు దయగల వేలుపు
తనవారలకై తనువే వీడెను
తనవను నన్నిటి దానమొసంగిన
తనెగద ఆప్తుడు, తెలియరె జనులు ॥ఇత॥

ఏజన్మములో చేసిన పుణ్యమె
ఇటుకీర్తించగ దయగలిగే
ఇకనాకేలర ఇతరుల యావ
ఇంతటితో సరి ఈశ్వర సాయీ ॥ఇత॥

రాగం :

నగవులు నిజమని నమ్మకుర
తగదిది సాయియె పరమనవే ॥వలపు॥

తొలినేజేసిన పాపపు దొంతర
తొలగదు తొందర పడవలెరా
నిలిపిన నామము నీదు నాల్కపై
నిలుచును నీడగ నీవెనుకే ॥వలపు॥

నీదనుదేది నీతోరాదుర
నాదీనాదని మానుమురా
నీదయజూపని సాయిదేవరని
వదలక పాదము బట్టుమురా ॥వలపు॥

## ఆధారం "బ్రోచేవారెవరురా" అనేపాట

బ్రోచేవారెవరురా నినువినా గురువరా ॥బ్రోచే॥

షిరిదీపతే నాపై నీకభిమానములేదా
దరిజేరి కావగ రాదా నామొరలను వినరావా
వరముల పలునే కోరెదనంచని
వెరవకు సాయీ కోరనురా ॥బ్రోచే॥

అలుకేలరా నాపై ఈ అన్యాయమిదేలా
విలువైన దారినిజూపినీకరుణను కురిపించు
నెలవైతివి నా హృదయములోనే
నిలకడనీయుము ఓసాయీ ॥బ్రోచే॥

రాగం : ఆనంద భైరవి

షిరిదీనగరికి చేరబోయెదను
దారిజూపు సాయి బాబా ॥షిరిదీ॥

మాసాధనయే మాకు మార్గమని
మాటతెలిసె సాయీ
మమ్ముపట్టిచేయి మాయండయినీవె
మమునడిపించర సాయీ.... బాబా ॥షిరిదీ॥

మతవిద్వేషమె మరణ కారణము
మాకు తెలిసె సాయి
మాకు సబూరి మంత్రము నేర్పి
మము నడిపించర సాయీ బాబా ॥షిరిదీ॥

## ఆధారం "కస్తూరి రంగ రంగామా అయ్య"

"కళ్యాణరామ రారా మాఅయ్య గోధుమలు విసిరి పోరా"
పాడేటి సాయివినినా వారెంత ధన్యులో చెప్పుడన్నా
॥కళ్యాణి॥

ఊరిలో వ్యాధులన్నీ ఆసాయి ఊరకేబాపెరన్నా
ఉరముపై బాది వ్యాధి ఆసాయిఒప్పుగా మాపెరన్నా
॥కళ్యాణి॥

అభిషేకమొకడు జేయ ఆనాడు వింతనేజూపెరన్నా
తలఒకటి తడిసెగానీ దేహంబు తడువనేతడువదన్న
॥కళ్యాణి॥

బిడ్డలను ఇచ్చిగాచీ పెన్నిధై బాబాయె నిలిచెనన్న
మతబేధములను బాప ఆసాయి మంట వెలిగించెనన్న
॥కళ్యాణి॥

## ఆధారం "రామలాలీ మేఘశ్యామలాలీ"

సాయిలాలీ రామా సాయీలాలీ
అలుపు సొలుపులేవే బాబా సాయీ లాలీ ॥సాయి॥

ఎన్నోమహిమలు జూపినావు ఏమినేర్పురా
ఇకనైనా నువు సేదదీరు నాథా లాలీ ॥సాయి॥

వేచీ ఉందురు సబూరి తోటి వీరలకేమి
కాసేపన్నా నిద్దురబోరా కమ్మగ సాయీ ॥సాయి॥

పుట్టుక నెరుగని పుణ్యుడవైనువు పుడమి కొస్తివే
పట్టివిడువవు చేయిని సాయిబాబా లాలీ ॥సాయి॥

ద్వారకామయి చేరినవారు ధన్యులు సాయీరాం
దారీ దిక్కు నీవేనయ్య దయగల సాయీరాం ॥సాయి॥

రాగం : అసావేరి

సాయినాధుడనాపై చలము చేసినావు
న్యాయమా? చెప్పవయ్య ॥సాయి॥

ప్రతిదినము నినువేడి ప్రార్ధనజేసితి
పలుకైన లేదేమో రయ్య
పాతకమ్ములు బాపు వాడవే
ప్రతినజేసితివంచు నమ్మితి
ప్రాణదాతవె పరమ గురుడవు
బంధువై రక్షించు బాబా ॥సాయి॥

హేమాడు నీకథను హితవుగ వ్రాశాడు
ఏమిపూజలు చేసినాడో
ఈయవే మాకట్టి శక్తిని
ఎందుకుయోచన న్యాయమ?
ఎదిరించెవారలు ఎవరయ్య
ఏదారిలేదయ్య ఈశ్వర ॥సాయి॥

ఆధారం : ఎవరు చేసినకర్మ....

ఎవరు చేసిన కర్మ వారనుభవించక
ఏటికైనను తప్పదన్నా

ఎరిగిదీనంతయు తిరిగి తప్పులుజేసి
దేవునే నిందించకన్నా ॥ఎవరు॥

కామ క్రోధమ్ములను గట్టలేకుంటివి
కాలమెల్లను గడిచె నన్నా!
కాలుండు వాకిటి గడపనే కలడురా
గతిసాయి ఒక్కడేనన్నా! ॥ఎవరు॥

మోహంబు లోభము మదమచ్చరంబులు
ముప్పుదెప్పించునోరన్నా!
ముసలివై రోగాలు ముంచ నేర్చితివన్న!
మ్రొక్కరా సాయినోరన్నా! ॥ఎవరు॥

ఆధారం : గంధము పూయరుగ...

తిలకము దిద్దరుగా కస్తూరి తిలకము దిద్దరుగా
తళతళ మెరిసెడి కన్నుల స్వామికి
తలచిన నిలచుచు పలికెడి సాయికి ॥తిలకము॥

వలువలు గట్టరుగా బాబాకు వలువలు గట్టరుగా
వలవల మనగని మానము గాచెడి
బలమగు సామికి బంగరు సాయికి ॥తిలకము॥

హారతులెత్తరుగా కర్పూర హారతులెత్తరుగా
అలసట నెరుగక అడుగుననడుగిడి
అడిగిన తడవున అండగు సాయికి ॥తిలకము॥

జోలలు పాడరుగ బాబాకు జోలలు పాడరుగా
చెలిమిని నైవేద్యంబిడు తడవున
కొలువై ఊయల లూగే సాయికి ॥తిలకము॥

ఆధారం : హారతి మీరేల ఈయరే

హారతి మీరేల ఈయరె
ఈ షిరిడి సాయికి హారతి మీరేల యీయరె

॥హారతి॥

నీటిదీపములెట్టువానికి
నీతినే నిలబెట్టు వానికి
నిదురనైనా గాచువానికి
నెనరుతో మీరంత నేడు ॥హారతి॥

మతపు మౌఢ్యమునాపు వానికి
మహిళలందరు గొల్చువానికి
మనకి శ్రద్ధ సబూరి నేర్పిన
మానవుండౌ ఈశ్వరునికిని ॥హారతి॥

## మంగళం

మంగళమో అయ్య! మాషిర్డి సాయీ
మంగళంబగు గాక మాబోంట్లకిపుడు

మంగళంబగు గాక మర్యాద జూపి
బీదల కడుపులకు పెట్టువారలకు

మంగళంబగు గాక శ్రద్ధ సబూరి
మానక తోడైమసలే వారికి

మంగళ గీతాల నిను పాడు వారికి
మదిలో నీజత వీడని వారికి

మంగళమగుగాక మంచిని కోరి
మంచిని చేసేమా మంచి ప్రజలకు